# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 116 క్రిష్ణా, బుధవారం 21 - 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## దావోస్‌లో ఏపీకి జాక్‌పాట్..




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20,**ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ రోజు దావోస్ లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేష్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది.

ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్క్‌ను అభివృద్ధి చేయడానికి =ఫ్గీ గ్రూప్ అంగీకరించింది.

మంత్రి లోకేష్ సమక్షంలో

దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండా ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మిక్స్ డ్ యూజ్, డిజిటల్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది.

రాయలసీమలోనూ..

రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూనే, విశాఖపట్నాన్ని నెక్స్ట్ జెన్ మిక్స్డ్ యూజ్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఆర్ఎంజడ్ ఈ పెట్టుబడులు పెట్టనుంది. రాయలసీమలో టేకులోడు వద్ద =ఫ్గీ గ్రూప్ సుమారు 1,000 ఎకరాలలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది. ఈ ప్రాంతంలో పారిశ్రామిక తయారీ, గిడ్డంగులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలను అభివృద్ధి చేస్తుంది.

విశాఖలో

విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు లక్ష్య సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆర్ఎంజడ్ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీనికివిశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుండి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్ కు మద్దతు ఇస్తుంది. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత ఇస్తుంది.

లక్ష కోట్ల పెట్టుబడులు.. లక్ష ఉద్యోగాలు ప్రాజెక్టులన్నింటిపై కలిపి రాబోయే ఐదేళ్లలో ఆర్ఎంజడ్ సంస్థ సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టనుంది. దీని ద్వారా ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాలలో సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. సింగిల్ విండో విధానం ద్వారా కాలపరిమితులతో కూడిన అనుమతులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ ప్రభుత్వం తమ కమిట్మెంట్ ను మరోసారి స్పష్టంచేసింది.ఏపీ ప్రభుత్వం అనుసరిసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయనీ చంద్రబాబు సర్కార్ ప్రకటించింది.

## హొసూర్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం బ్రేకులు,,,

## చంద్రబాబుపై తమిళ తంబీల ఆరోపణలు




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20,** తమిళనాడులోని హొసూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఈ వ్యవహారం తమిళనాట రాజకీయ దుమారం రేపుతోంది. ఇక హొసూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం ఆగిపోవడానికి ఏపీ సీఎం చంద్రబాబు అంటూ తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఓ తమిళ దినపత్రికలోనూ ఈ మేరకు చంద్రబాబు నాయుడు ఫొటోతో కూడిన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. చంద్రబాబు కుప్పంలో విమానాశ్రయం నిర్మిస్తుండటంతో.. హొసూరుకు ఎయిర్‌పోర్టు రావడం అనుమానంగా మారిందని ఆ కథనంలో పేర్కొన్నారు. కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తుండగా.. వాటిని తిప్పికొడుతూ అసలు నిజాన్ని మరికొందరు నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. దీంతో ఈ హొసూర్, కుప్పం ఎయిర్‌పోర్టు వ్యవహారం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అసలేం జరిగింది?

తమిళనాడులోని పారిశ్రామిక నగరమైన హొసూర్‌లో 2 వేల ఎకరాల భారీ విస్తీర్ణంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మించాలని ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ హొసూర్ ఎయిర్‌పోర్టు కు సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు పంపించగా.. అక్కడ షాక్ తగిలింది. భద్రతా కారణాల రీత్యా ఈ హొసూర్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టుకు అనుమతిని నిరాకరించింది.

ఈ హొసూర్ ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని తిరస్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా రెండు కారణాలను వెల్లడించింది. హొసూర్ సమీపంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఉంది. అక్కడ నిరంతరం రక్షణ విమానాలు, హెలికాప్టర్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తూ ఉంటారు. ఆ సమీపంలో ఎయిర్‌పోర్టు నిర్మిస్తే.. ముప్పు వాటిల్లుతుందని రక్షణ శాఖ పేర్కొంది. మరోవైపు.. బెంగళూరులోని కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో 2033 వరకు మరో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించకూడదని ఉన్న నిబంధన కూడా దీనికి ఒక అడ్డంకిగా మారింది.

కుప్పం ఎయిర్‌పోర్టు

అయితే ఈ హొసూరుకు 90 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పంలో మాత్రం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. ఇప్పుడు ఇదే తమిళ తంబీల ఆగ్రహానికి కారణం అవుతోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం (రామకుప్పం మండలం)లో 1250 ఎకరాల్లో ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కేంద్రం, టీడీపీపై డీఎంకే విమర్శలు

అయితే హొసూరు ఎయిర్‌పోర్టుకు అనుమతులు నిరాకరించిన కేంద్రం.. కుప్పం ఎయిర్‌పోర్టుకు సహకరిస్తోందని డీఎంకే, కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ఎన్డీఏ కూటమిలో కీలకంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఒత్తిడి కారణంగా.. హొసూర్ ఎయిర్‌పోర్టును వద్దని, కుప్పం ఎయిర్‌పోర్టుకు కేంద్రం మద్దతు ఇస్తోందని తమిళనాడు నేతలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడిది కూడా టీడీపీనే కావడంతో.. తమిళ నేతల అనుమానం మరింత బలపడుతోంది.

రాజకీయ విమర్శలు

ఈ వ్యవహారంపై తమిళనాడుకు చెందిన కృష్ణగిరి కాంగ్రెస్ ఎంపీ గోపీనాథ్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని ఆరోపించారు. గత 30 ఏళ్లుగా హొసూర్‌లో ప్రైవేట్ రన్‌వే ఉందని.. ప్రధానమంత్రి సహా చాలా మంది ప్రముఖులు వచ్చే పెద్ద విమానాలు కూడా హొసూర్‌లో ల్యాండ్ అవుతున్నాయని.. అప్పుడు లేని భద్రతా సమస్యలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయని గోపీనాథ్ ప్రశ్నించారు.

తమిళనాడుపై ప్రభావం

తమిళనాడులోని కృష్ణగిరి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం కేవలం 36 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీనివల్ల ఇప్పుడు హొసూరు కాకుండా కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మించి అందుబాటులోకి వస్తే.. హొసూర్ పారిశ్రామికవేత్తలు మాత్రమే కాకుండా అక్కడి ప్రజలు కూడా దాన్నే వినియోగిస్తారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తోంది. దీనివల్ల తమిళనాడు ప్రతిపాదించిన హొసూరు ఎయిర్‌పోర్టు కల చెదిరిపోయే అవకాశాలు ఉన్నాయని తమిళనాడు నేతలు ఆరోపిస్తున్నారు.

సోషల్ మీడియాలో నెటిజన్ల ఫైట్

ఇక ఇదే ఎయిర్‌పోర్టుల వ్యవహారం సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. హొసూరు ఎయిర్‌పోర్టును కేంద్రం తిరస్కరించడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని ఓ తమిళ పత్రిక రాసిన కథనాన్ని చెన్నై అప్డేట్స్ అనే ఎక్స్ హ్యాండిల్‌లో షేర్ చేసి.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కూడా చంద్రబాబు పార్టీకి చెందినవారేనని పేర్కొన్నారు. కుప్పం వద్ద ఎయిర్‌పోర్టు నిర్మిస్తున్నారని కూడా తెలిపారు.

హొసూర్ ఎయిర్‌పోర్టు అవసరమా?

అయితే ఈ వాదనను నెటిజన్లు ఖండిస్తున్నారు. శాటిలైట్ టౌన్ రింగ్ రోడ్డు (ఎస్‌టీఆర్ఆర్) పూర్తి అయిన తర్వాత.. హొసూర్ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు కేవలం 30 నిమిషాల్లో వెళ్లిపోవచ్చని.. ఇది 6 నెలల్లో పూర్తి అవుతుందని అంచనా వేసినట్లు మరో నెటిజన్ తెలిపారు. హొసూర్‌కు ప్రత్యేక ఎయిర్‌పోర్టు అవసరం లేదని.. ఇది కేవలం బీజేపీకి వ్యతిరేకంగా రానున్న ఎన్నికల కోసం డీఎంకే చేస్తున్న ప్రచారమని కొట్టిపారేశారు. దానికి కౌంటర్‌గా హొసూర్ ఎయిర్‌పోర్టును.. హొసూర్-కృష్ణగిరి-ధర్మపురి ప్రాంతాలకు సేవలు అందించడానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను ఉద్దేశించి ప్రతిపాదించిందని.. ఆ ఎయిర్‌పోర్టు అక్కడ ఇప్పుడు చాలా అవసరమని పేర్కొన్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. హొసూరు, కృష్ణగిరి ప్రాంతాలకు ఏపీ, కర్ణాటకలకు చేరువగా ఉంటాయి. అంతే కాదు.. ఈ ప్రాంతంలో తెలుగు ప్రజలే ఎక్కువగా ఉంటారు. కృష్ణగిరి ఎంపీ కూడా తెలుగు వ్యక్తే. బెంగళూరు విమానాశ్రయానికి 150 కి.మీ. దూరం వరకు కొత్త ఎయిర్‌పోర్టు నిర్మించొద్దని 2008లో నిబంధన విధించారు. ఒకవేళ ఇప్పుడు హొసూరులో విమానాశ్రయం ఏర్పాటైనా సరే.. ఈ నిబంధన ప్రకారం 2033 వరకు కొత్త విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కుదరదు. అయినా సరే తమిళ నేతలు రాద్ధాంతం చేస్తుండటం, చంద్రబాబు నాయుణ్ని ఈ వివాదంలోకి లాగడం గమనార్హం.

## పెళ్లి చేసుకోవటం, గర్భవతులను చేసి వదిలేయడం



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20** సమాజంలో రోజురోజుకూ అనేక నేరాలు, మరెన్నో ఘోరాలు చోటుచేసుకుంటున్నాయి. సాటి మనిషిని నమ్మే పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. ఆశ, అత్యాశ, స్వార్థం, మోహం, కామం.. ఇలాంటి కారణాలతో జరుగుతున్న దారుణాలెన్నో. అలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటుచేసుకుంది. సోమవారం రోజున గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్‌కు ఇద్దరు మహిళల ఫిర్యాదుతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ముసుగులో తిరిగే ఓ వ్యక్తి అసలు బాగోతం, అతను సాగించిన యవ్వారం వెలుగులోకి వచ్చింది.

బాధితులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన శ్రీకాంత్ ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఇతనికి రేపల్లెకు చెందిన ఓ యువతితో పరిచయమైంది. అప్పటికి ఆ అమ్మాయి డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉంటోంది. పైగా అతనికి దూరపు బంధువు. పెళ్లిళ్లు, ఇతరత్రా శుభకార్యాల సమయంలో కలిసేటప్పుడు.. పరిచయమైంది. అలా ఇద్దరి మధ్య మాటలు కలిశాయి. ఆ తర్వాత మనసులు కలిశాయి. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని అనుకున్నారు. అయితే పెళ్లికి అమ్మాయి కుటుంబసభ్యులు నిరాకరించారు. దీంతో శ్రీకాంత్ ఆ యువతిని తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడు. ఈ పెళ్లి 2019లో జరిగింది. పెళ్లి జరిగిపోయిన తర్వాత.. ఇక చేసేదేమీ లేక యువతి కుటుంబసభ్యులు వారి పెళ్లిని అంగీకరించారు.

శ్రీకాంత్‌కు కట్నంగా 15 సవర్ల బంగారంతో పాటుగా రూ.10లక్షలు ఇచ్చారు. కొన్ని రోజులు వారి కాపురం బాగానే సాగింది. అయితే యువతి గర్భవతి అయిన తర్వాత శ్రీకాంత్ ఆమెను పుట్టింటికి పంపించాడు. ఆ తర్వాత పట్టించుకోకుండా వదిలేశాడు. బాబు పుట్టిన తర్వాత కూడా కాపురానికి తీసుకెళ్లలేదు. అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. పెద్దలు పంచాయితీ చేసిన ఉపయోగం లేకుండా పోయింది. దీంతో యువతి కుటుంబసభ్యులు శ్రీకాంత్ మీద పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఇదిలా ఉండగానే పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా శ్రీకాంత్ మరో పెళ్లి చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాకు చెందిన యువతిని 2023లో వివాహం చేసుకున్నాడు. కట్నంగా రూ.5లక్షలు నగదు, ఇతర లాంఛనాలను యువతి కుటుంబసభ్యులు పూర్తి చేశారు. ఆ యువతి గర్భవతై.. ఏడు నెలల కడుపుతో ఉన్న సమయంలో శ్రీకాంత్ ఆమెను పుట్టింట్లో వదిలిపెట్టాడు. వీరికి ఓ బాబు పుట్టిన తర్వాత శ్రీకాంత్‌కు అప్పటికే పెళ్లైనట్లు ఖమ్మం యువతికి తెలిసింది. విడాకులు ఇవ్వకుండానే రెండో పెళ్లి చేసుకున్నావా అంటూ నిలదీసింది. దీంతో అప్పటి నుంచి శ్రీకాంత్ ఆమె ఇంటికి పోవటం మానేశాడు. యువతి కుటుంబసభ్యులు గట్టిగా అడిగితే అసలు తనను వివాహం చేసుకోలేదని, 2013 సంవత్సరం నుంచి సహజీవనం చేస్తున్నానని చెప్తున్నాడంటూ బాధితురాలు వాపోయింది.

ఇలా ఉండగానే మరో యువతి ఫోటోను మార్ఫింగ్ చేసిన శ్రీకాంత్.. ఆమెనే పెళ్లి చేసుకుంటానంటూ వీరిద్దరికీ ఫోటోలు పంపించి బెదిరిస్తున్నాడు. దీంతో రేపల్లె మహిళ, ఖమ్మం మహిళ ఇద్దరూ కలిసి సోమవారం గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్‌ను కలిసి మనోడి మీద ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# ఫ్రెంచ్ వైన్, షాంపేన్‌లపై 200 శాతం టారీఫ్‌లు..

## మరో బాంబు పేల్చిన ట్రంప్



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20, తాను ప్రతిపాదించిన 'గాజా శాంతి బోర్డు'లో చేరడానికి తిరస్కరించడంతో ఫ్రాన్స్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. దీంతో ఆ దేశం నుంచి దిగుమతి చేసుకునే వైన్, షాంపేన్‌లపై 200 శాతం టారీఫ్‌లు విధిస్తానని బెదిరింపులకు పాల్పడ్డారు. అంతేకాదు, గ్రీన్‌లాండ్ విషయంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తనకు పంపిన ఒక ప్రైవేట్ సందేశాన్ని కూడా ట్రంప్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమెరికాను ఫ్రాన్స్ ఎగతాళి చేయడంతో ట్రంప్ ఈ తీవ్రమైన చర్యకు దిగారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు అంతగా ఆసక్తి చూపుతున్నారో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ చెప్పిన కారణాలను ఫ్రాన్స్ ఎద్దేవా చేసింది.

"నేను వారి (ఫ్రాన్స్) వైన్, షాంపైన్‌లపై 200 శాతం సుంకాలు విధిస్తాను. అప్పుడు వాళ్లు చేరతారు. చేరకపోయినా పర్వాలేదు' అని బెదిరించారు. ఈ 'శాంతి మండలి' మొదట్లో గాజా పునర్నిర్మాణం కోసం ఉద్దేశించినప్పటికీ, దాని పరిధి కేవలం గాజాకే పరిమితం కాదని తెలుస్తోంది.

మెక్రాన్ పంపిన ప్రైవేట్ సందేశంలో.. ఇరాన్, సిరియా విషయాల్లో మేము ఏకీభవిస్తున్నామని, కానీ గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ చేస్తున్న పని తనకు అర్థం కాలేదని తెలిపారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ట్రంప్‌తో పాటు ఇతర +7 నేతలను కలవడానికి, అలాగే ఉక్రెయిన్, డెన్మార్క్, సిరియా, రష్యా ప్రతినిధులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నానని మెక్రాన్ చెప్పారు. ట్రంప్ ప్రతిపాదించిన 'శాంతి మండలి'లో ఆహ్వానానికి ఫ్రాన్స్ సానుకూలంగా స్పందించలేదని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. ఈ మండలి పరిధి గాజాకే పరిమితం కాదని పేర్కొంది.

గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను ఫ్రాన్స్ ఎద్దేవా చేసింది. భవిష్యత్తులో రాబోయే ముప్పును నివారించడానికి ముందుగానే నష్టం కలిగించాలనే ఆలోచన సరికాదని వ్యాఖ్యానించింది. 'ఒకవేళ ఎప్పుడైనా నిప్పు అంటుకుంటే, అగ్నిమాపక సిబ్బంది జోక్యం చేసుకుంటారు.. కాబట్టి ఇప్పుడే ఇంటిని కాల్చేయడం మంచిది.. ఒకవేళ ఎప్పుడైనా షార్క్ దాడి చేస్తే అప్పుడు జోక్యం చేసుకుంటారు కాబట్టి ఇప్పుడు లైఫ్‌గార్డ్‌ను తినేయడం మంచిది.... ఒకవేళ ఎప్పుడైనా ప్రమాదం జరిగితే, నష్టం జరుగుతుంది.. కాబట్టి ఇప్పుడు కారును ఢీకొట్టడం మంచిది' అంటూ ఫ్రాన్స్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. చైనా, రష్యాల నుంచి భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందని, అందుకే ట్రంప్ గ్రీన్‌లాండ్‌పై దృష్టి సారించారని బెస్సెంట్ సమర్థించారు. 'భవిష్యత్తులో ఆర్కిటిక్ కోసం ఈ పోరాటం నిజమైంది... మేము మా చీూూ హామీలను కొనసాగిస్తాం. రష్యా నుంచి లేదా మరేదైనా ప్రాంతం నుంచి గ్రీన్‌లాండ్‌పై దాడి జరిగితే, మేము అందులో భాగమవుతాం' అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఫ్రాన్స్ వ్యంగ్యంగా స్పందించింది.

# దావోస్ టూర్‌లో చంద్రబాబు, రేవంత్ సైలెంట్ వ్యూహం..



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20, ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాలు 2026 జనవరి 19 నుంచి 23 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమయ్యాయి . ఈ ఏడాది దావోస్ సదస్సు భారత్‌కు ప్రత్యేకంగా మారింది. 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్, 10 రా(ష్టాల భాగస్వామ్యం, కేంద్ర మంత్రులు, 6 మంది ముఖ్యమంత్రులు, 100కుపైగా భారతీయ సీఈవోలు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈసారి దావోస్ వేదికపై భారత్ కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక భవిష్యత్‌ను గ్లోబల్ లీడర్ల ముందు ప్రదర్శించడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దావోస్‌లో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్ ఈసారి ఒక మినీ ఎకానమీలా మారింది. ఉదయం నుంచి రాత్రివరకు వరుసగా రా(ష్టాల రౌండ్‌టేబుల్ మీటింగ్‌లు, సీఈవో ఇంటరాక్షన్‌లు, ఇండ(స్ట్రీ సెషన్లు జరుగుతున్నాయి. గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు ఒకే రోజు మూడు నుంచి నాలుగు రా(ష్టాలతో సమావేశాలు జరపడం ఈసారి కొత్త ట్రెండ్‌గా మారింది. భారత్ ఈసారి 'వన్ నేషన్ – మల్టిపుల్ డోర్స్' వ్యూహంతో ముందుకు వచ్చింది. అంటే ఒకే దేశం కానీ పెట్టుబడులకు ఎన్నో ప్రవేశ దారులు. ఇదే సందేశం గ్లోబల్ ఇన్వెస్టర్లకు బలంగా చేరాలా ప్లాన్ చేసింది భారత్ .

10 రా(ష్టాల హాజరు.. గ్లోబల్ ఫోకస్

ఈ దావోస్ సమావేశాల్లో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అస్సాం, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ రా(ష్టాలు పాల్గొంటున్నాయి. ప్రతి రాష్ట్రం తమ బలాలు, పెట్టుబడి అవకాశాలను ప్రపంచ కంపెనీలకు వివరిస్తోంది. దీంతో రా(ష్టాల మధ్య పోటీ స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి దావోస్‌కు స్పష్టమైన విజన్‌తో వచ్చారు. దావోస్ బయలుదేరే ముందు సమ్మక్క–సారలమ్మ జాతరలో ప్రార్థనలు చేయడం ద్వారా ఆయన రాజకీయంగానే కాదు, భావోద్వేగంగా కూడా ఒక బలమైన సంకేతాన్ని ఇచ్చారు. ఈ తెల్లవారు జామున జ్యూరిచ్ చేరుకున్న సిఎంకు ఘన స్వాగతం లభించింది. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌తో 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యాన్ని గ్లోబల్ వేదికపై వివరించనున్నారు . దావోస్‌లో తెలంగాణ పెవిలియన్‌లో గూగుల్, సేల్స్‌ఫోర్స్, యూనిలీవర్, హనీవెల్, లోరియల్, నోవార్టిస్, టాటా గ్రూప్, డీపీ వరల్డ్, ఇన్ఫోసిస్, సిస్కో వంటి టాప్ గ్లోబల్ కంపెనీల సీఈవోలతో ఎక్స్‌క్లూసివ్ మీటింగ్‌లు ఉండనున్నాయి . తెలంగాణ పెవిలియన్‌లో , లైఫ్ సైన్సెస్, తయారీ విస్తరణ, ఇన్నోవేషన్ రంగాలపై చర్చలు సాగుతున్నాయి. గత ఏడాది దావోస్‌లో వచ్చిన పెట్టుబడి హామీల అమలు ఈసారి ప్రధాన అజెండాగా మారింది. హైదరాబాద్‌లో ఉన్న గ్లోబల్ కంపెనీలు తమ కార్యకలాపాలు విస్తరించడంపై చర్చలు జరుపుతున్నాయి. కొన్ని సంస్థలు హైదరాబాద్‌ను తమ ఆసియా హెడ్‌క్వార్టర్స్‌గా మార్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ఆంధ్రప్రదేశ్ వ్యూహం.. ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ బృందం దావోస్‌లో ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేయడం ప్రధాన హైలైట్. బెల్వెడేర్, ప్రొమెనేడ్ 89లో ఏర్పాటు చేసిన ఈ పెవిలియన్ రా(ష్టానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. చాలా రా(ష్టాలు ఇండియా పెవిలియన్‌ను పంచుకుంటుండగా.. ఆంధ్రప్రదేశ్‌కు స్వంత పెవిలియన్ దక్కడం దావోస్ వేదికపై రాష్ట్ర స్థాయిని సూచిస్తోంది. మంత్రి నారా లోకేశ్, టీ.జి. భరత్ సహా బలమైన బృందంతో చంద్రబాబు నాయుడు స్విస్ కంపెనీలతో ఫోకస్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. హబ్ అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగం, అగ్రి–ఫుడ్ హబ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్ రీసెర్చ్ వంటి రంగాలపై ఆంధ్రప్రదేశ్ బలమైన పిచ్ ఇస్తోంది. ముఖ్యంగా బుహ్లర్ గ్రూప్‌తో అగ్రి–ఫుడ్ రంగంలో భాగస్వామ్యంపై చర్చలు సాగుతున్నాయి ఉదయం వేళల్లో తయారీ రంగంపై మీటింగ్‌లు, సాయంత్రం వేళల్లో టెక్, ఎనర్జీ రంగాలపై చర్చలు జరుగుతున్నాయి. కొన్ని యూరోపియన్ కంపెనీలు ఇప్పటికే రా(ష్టాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

తెలుగు రా(ష్టాల సైలెంట్ రన్

దావోస్ వేదికపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య సైలెంట్ పోటీ కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ తయారీ రంగంలో దూసుకెళ్తుంటే, తెలంగాణ టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ముందంజలో ఉంది. అయితే రెండు రా(ష్టాల సందేశం మాత్రం ఒకటే – భారత్‌లో పెట్టుబడులకు తెలుగు రా(ష్టాలు సురక్షిత, గమ్యస్థానాలుగా చాటి చెపుతున్నారు . ఈసారి దావోస్‌లో కీలక చర్చలు లాబీలు, కాఫీ బ్రేక్‌లలో, మంచుతో నిండిన నడక మార్గాల్లోనే నిజమైన డీల్స్‌పై చర్చలు జరుగుతున్నాయి. ఒక చిన్న కాఫీ మీటింగ్ పెద్ద పెట్టుబడులకు దారి తీసే అవకాశం ఉందని భారత అధికారులు చెబుతున్నారు.

# సామాన్యులకు రిలీఫ్.. చౌవక ధరకే కూరగాయలు.

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20, సామాన్యులకు నిత్యావసర సరుకుల భారం తగ్గింది. కూరగాయల ధరలు కాస్త తగ్గుముఖం పడుతున్నాయి. ముఖంగా రోజూ కూరల్లోకి ఉపయోగించే టమాటా ధరలు భారీగా తగ్గాయి. వీటి ధరలు రోజురోజుకు పడిపోతున్నాయి. వంటల్లో తరచూ ఉపయోగించే టామాటా ధరలు కుల్పకూలడంతో సామాన్యులు ఊరట చెందుతున్నారు. కొద్దిరోజుల క్రితం టామాటా ధరలు కేజీ రూ.40 నుంచి రూ.50 వరకు పలకగా.. గత వారం రూ.25కి పడిపోయాయి. ఇప్పుడు రూ.10 తగ్గి రూ.15కే లభిస్తున్నాయి. ఇక కాకర ధరలు కాస్త పెరిగాయి. తెలుగు రా(ష్టాల్లో కూరాగాయల ధరలు వివిధ నగరాల్లో ఎలా ఉన్నాయో చూద్దాం.

హైదరాబాద్‌లో ధరలు

మంగళవారం హైదరాబాద్‌లోని కూకట్ పల్లి రైతు మార్కెట్‌లో కేజీ టామాటా రూ.17గా ఉంది. దొండకాయ రూ.45, చిక్కుడుకాయ రూ.23, గోరుచిక్కుడు రూ.35గా ఉంది. ఇక బీట్ రూట్ కేజీ రూ.15, క్యాప్చికం రూ.43, బెండకాయ రూ.35, వంకాయ రూ.23, పచ్చిమిర్చి రూ.45, బజ్జిమిర్చి రూ.35, ఎండుమిర్చి రూ.220గా ఉంది. దోసకాయ కేజీ రూ.19, కీర దోస రూ.18, సొరకాయ రూ.20, ఆలుగడ్డ రూ.17, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.45, క్యారెట్ రూ. 25, బీన్స్ రూ.45గా ఉన్నాయి. ఉల్లిగడ్డ కేజీ రూ.20, చామగడ్డ రూ.28. కంద రూ.35, పొట్లకాయ రూ.18గా ఉంది.


గుంటూరులో ఇలా..

ఇక గుంటూరులోని ఎన్టీఆర్ రైతు బజార్‌లో టామాట కేజీ రూ.22, బెండ రూ.20, వంగ రూ.25, పచ్చిమిర్చి రూ.37, కాకక రూ.30, క్యారెట్ రూ.32గా ఉంది. ఇక క్యాబేజ్ రూ.23, బీరకాయ రూ.38, దొండకాయ రూ.49, బంగాళదుంప రూ. 25, ఉల్లిపాయలు రూ.25, దోస రూ.40, పొట్టకాయ రూ.20, చామ రూ.23గా ఉంది. బీట్‌రూట్ రూ.25, కీర రూ.30, క్యాప్చికం రూ.55గా ఉంది. గోంగూరు, తోటకూర, చుక్కకూర రూ.10గా ఉంది. మెంతికూర రూ.5, కొత్తిమీర రూ.20గా ఉంది.

విజయవాడలో కూరగాయల ధరలు

ఇక విజయవాడ రైతు మార్కెట్లో కేజీ టామాటా రూ.19, వంగ రూ.25, బెండ రూ.24, పచ్చిమిర్చి రూ.32, కాకర రూ.40, క్యాబేజీ రూ.22, బంగాళదుంప రూ.23, ఉల్లిపాయలు రూ.24, గోరుచిక్కుడు రూ.32, దోస రూ.40, సొరకాయ రూ.10, బీరకాయ రూ.24, చామదుంప రూ.26, కీరదోస రూ.30గా ఉంది.

# ఏపీలోని రైతులకు సూపర్ న్యూస్.. నేటి నుంచి కొత్త పథకం.



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20, పాడి రైతుల కోసం ఏపీ ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించింది. పాడి పశువులపై ఆధారపడి జీవనం కొనసాగించే రైతులకు లబ్ధి చేకూర్చేలా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పాడి రైతులకు పశువులే జీవనాధారం. వాటి పెంపకం, పాలు ద్వారా వచ్చే ఆదాయంమే వారికి జీవనోపాధి. దీంతో పశువులు ఆరోగ్యంగా లేకపోయినా రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ప్రతీ గ్రామంలో పశు వైద్యశాలలు అందుబాటులో ఉండవు. మండల కేంద్రంలోనే లేదా కొన్ని గ్రామాల్లోనే వీటి సేవలు ఉంటాయి. దీంతో పశువులు అనారోగ్యానికి గురైతే అక్కడికి తీసుకెళ్లాల్సి వచ్చింది. దీని వల్ల పాడి రైతులకు సమయం వృధా అవ్వడంతో పాటు వేరే ప్రాంతానికి చికిత్స కోసం తరలించేందుకు ఖర్చు కూడా అవుతుంది. పాడి రైతులకు ఈ భారాన్ని తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి నాంది పలికింది. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాట్లు చేయడంతో పాటు పశువుల కోసం 104 తరహాలోనే ప్రత్యేక అంబులెన్స్?లు ప్రవేశపెట్టింది.

మంగళవారం నుంచి సేవలు

పశువులకు వైద్య చికిత్స అందించేందుకు రాష్ట్రంలో 300 అంబులెన్స్?లను ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వీటిల్లో 175 అంబులెన్స్?లను 104 తరహాలోనే మార్పులు చేసింది. ఇవి మంగళవారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ అంబులెన్స్?లు రోజుకో గ్రామంలో సేవలు అందిస్తాయి. ఒక గ్రామంలో ఉదయం నుంచి రాత్రి వరకు అందుబాటులో ఉంటాయి. ఇక్కడ ఉచితంగా పశువులకు వైద్య చికిత్స అందిస్తారు. పశు వైద్యశాలలు లేని గ్రామాలకు 20 రోజులకు ఒకసారి ఈ అంబులెన్స్?లు వెళతాయి. మంగళవారం నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి రానుండగా.. పాడి రైతులకు వ్యయప్రయాసలు తప్పనున్నాయి. సోమవారం ఈ అంబులెన్స్?లను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించగా.. మంళవారం నుంచి ఊరూరా తిరుగుతాయని పేర్కొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరాల్లో పశువులకు ఉచితంగా వైద్య చికిత్స అందించనున్నారు. అలాగే పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాణా అందిస్తుండగా.. ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు అచ్చెన్నాయుడు చెప్పారు. పశువులకు మూడేళ్ల పాటు ఇన్సూరెన్స్ కల్పిస్తామని, రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైపీపీ ప్రభుత్వం రూ.150 కోట్ల ఇన్సూరెన్స్ బకాయిలను నిలిపివేస్తే.. తాము అధికారంలోకి వచ్చాక విడుదల చేసినట్లు తెలిపారు. గతంలో రైతు ఫోన్ చేస్తే అంబులెన్స్ వచ్చే విధానం ఉండేదని, అది విజయవంతం కాకపోవడంతో నిలిపివేసినట్లు తెలిపారు. ఈ నెల 31 వరకు ఉచిత పశు వైద్య శిబిరాలు అందుబాటులో ఉంటాయని, రైతులు ఉపయోగించుకోవాలని కోరారు.

# మంత్రి భరత్ మాట తప్పారు

క్రైం కౌంటర్ న్యూస్, అమరావతి, జనవరి 20: పారిశ్రామిక రాయితీల బకాయిలను సంక్రాంతిలోపు పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన మంత్రి టీజీ భరత్? మాట తప్పారని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు విమర్శించారు. గత నాలుగు సంవత్సరాలుగా తమకు రావాల్సిన రాయితీలను విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందంటూ ధ్వజమెత్తారు. మంగళవారం రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఇన్సెంటివ్స్? బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబరులో నిధులు విడుదల చేసినప్పటికీ.. పరిశ్రమలశాఖ అధికారులు కొంతమందికి మాత్రమే చెల్లించారని, ఇంకా 50శాతం మందికి పైగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాయితీ డబ్బులు చెల్లించలేదన్నారు. గత డిసెంబరులో ఏపీఐఐసీ ఎదుట ధర్నాకు దిగినప్పుడు... సంక్రాంతిలోపు ఇన్సెంటివ్స్? బకాయిలు పూర్తిగా చెల్లిస్తామని మంత్రి భరత్? హామీ ఇచ్చారని, సంక్రాంతి వెళ్లిపోయినా మాట నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనార్?బాబు, జాయింట్? సెక్రటరీ పెనుమాల నాగకుమార్?, మహిళా నాయకురాళ్లు కారెం సత్యనారాయణమ్మ, పాలా నాగలక్ష్మి తదితరులు మాట్లాడుతూ... మంత్రి భరత్? ఇచ్చిన హామీని నిలబెట్టుకోనందునే ధర్నాకు దిగాల్సివచ్చిందని తెలిపారు. సంఘ రాష్ట్ర నాయకులు జంగా త్రిమూర్తులు, చిన్న మౌలాలి, వరికూటి నీరజ, డాక్టర్? మద్దాల బిందు, కనపర్తి విజయరాజు, సరిహద్దు దయాకర్?, కొడాలి రాంబాబు, జగదీష్?, వి.భక్తవత్సలం తదితరులు ఈ ధర్నా కార్యక్రమానికి నాయకత్వం వహించారు.



# ఎన్టీఆర్ విగ్రహంపై వైసీపీ రచ్చ!


**దాని మాటున కులచిచ్చుకు యత్నం**
**నిధుల సమీకరణపై నిర్ణయమే తీసుకోలేదు**
**అయినా 1,750 కోట్లు దుర్వినియోగమంటూవైసీపీ నేతల అసత్య ఆరోపణలు**
**నాడు పోలవరం పూర్తి కాకుండానే..భారీ వైఎస్? విగ్రహం ఏర్పాటుకు సిద్ధం**
**విమర్శలు రావడంతో వెనక్కి తగ్గిన వైనం**
**వీటిని జనంలోకి తీసుకెళ్లాలని టీడీపీ నిర్ణయం**



**క్రైం కౌంటర్ న్యూస్,**అమరావతి, జనవరి 20 రాజధానిలో అమరావతిలో ఎన్టీఆర్? విగ్రహం ఏర్పాటు విషయంలో వైసీపీ దుష్ప్రచారంపై ఎన్టీఆర్? అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిని కులాలకు ఆపాదిస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టేలా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని ఎన్టీఆర్? అభిమానులు మండిపడుతున్నారు. ఫేక్? ఐడీలతో సోషల్? మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ సోషల్? మీడియా బృందం ఇంతటితో ఆగకుండా వైసీపీ నేతలనూ రంగంలోకి దించి రెచ్చగొట్టేలా మాట్లాడిస్తోందని టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. 'గుజరాత్? ప్రైడ్?' పేరుతో ఆ రాష్ట్రంలో సర్దార్? పటేల్? విగ్రహాన్ని 'ఏకతా విగ్రహం (స్టాట్యూ ఆప్? యూనిటీ)' పేరుతో ఏర్పాటు చేసి పర్యాటకంగా పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు. అదే తరహాలో అమరావతిలో 'తెలుగు ప్రైడ్?' థీమ్?తో ఎన్టీఆర్? విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. అయితే దీనికి నిధులు ఎలా సమీకరించాలో ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈలోగానే వైసీపీ ఎన్టీఆర్? విగ్రహానికి రూ.1,750 కోట్లు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారంటూ దుష్ప్రచారం ప్రారంభించింది. నీరుకొండలో ఆ విగ్రహం ఏర్పాటు చేయడమంటే.. దళితులను కించపరచడమేనని ఆ పార్టీ నాయకులు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవానికి ఎన్టీఆర్? విగ్రహాన్ని పీపీపీ పద్ధతిన ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఎక్కువ శాతం నిధులను సమీకరించి ప్రభుత్వ భాగస్వామ్యం వీలైనంత తక్కువగా ఉండేలా చూసేందుకు ప్రభుత్వ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. ఎన్టీఆర్? విగ్రహం చెంతనే ఆహ్లాదకమైన పార్కు, పర్యాటకాన్ని ఆకర్షించేలా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, ఫ్యూచర్? మ్యూజియం వంటివి ఏర్పాటు చేయాలని సర్కారు యోచిస్తోంది. ఎన్టీఆర్? విగ్రహం ఏర్పాటు చేయాలని స్వయంగా నీరుకొండ గ్రామస్థులే ప్రభుత్వాన్ని కోరుతుండగా.. వైసీపీ నాయకులు అందుకు భిన్నంగా దుష్ప్రచారం చేస్తుండటం గమనార్హం. నిత్యం కులాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలు, ఆ పార్టీ సోషల్? మీడియా బృందం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని టీడీపీ శ్రేణులు, ఎన్టీఆర్? అభిమానులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్? ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు మధ్యలో భారీ వైఎస్? విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అయితే నిర్మాణం పూర్తికాకుండానే విగ్రహం ఏర్పాటు ఏమిటన్న విమర్శలతో వెనక్కి తగ్గింది. వీటిని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్లాలని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి.

# ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలన్న నారాయణ

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20,** నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగంతో నేల విషతుల్యమవుతోందని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలాగే ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.దేశంలో అత్యంత సారవంతమైన భూములు ఉన్నప్పటికీ యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని నారాయణ అన్నారు. విత్తనాలు, ఎరువుల కంపెనీలు కార్పొరేట్?ల చేతుల్లో ఉండటంతో లాభాలు బడా కంపెనీలకే చేరుతున్నాయని విమర్శించారు. చివరి ఊపిరి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు.



# రైతుల భూముల రీసర్వే విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20,**భూముల రీసర్వేపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రీసర్వే కాలాన్ని 90 రోజుల నుంచి 143 రోజులకు పెంచారు. ఈ విషయాన్ని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. భూముల రీసర్వే 2.0 కార్యక్రమాన్ని పూర్తి కచ్చితత్వంతో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రీసర్వేకు సంబంధించిన పలు కీలక వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకూ మూడు దశలలో 2,097 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసినట్లు అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. నాలుగో విడతలో 1,613 గ్రామాల్లో భూముల రీసర్వే కొనసాగుతున్నట్లు తెలిపారు. రైతుల భాగస్వామ్యంతో ఈ ప్రక్రియను చేపడుతున్నామనీ.. రీసర్వే కాలాన్ని కూడా 90 రోజుల నుంచి 143 రోజులకు పెంచినట్లు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ క్రమంలోనే వైసీపీ హయాంలో చేపట్టిన భూముల సమగ్ర సర్వేపై అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని.. ప్రజల నుంచి7.5 లక్షల ఫిర్యాదులు వచ్చాయని మంత్రి వివరిచారు. వైసీపీ హయాంలో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ముద్రించారని.. అయితే ఆ క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే.. రియల్ టైమ్ డేటా కనపించడం లేదని అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. అలాంటి తప్పులు లేకుండా తమ ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని.. పాసు పుస్తకాల మీద రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందని మంత్రి వివరించారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే రియల్ టైమ్ సమాచారం రావటమే కాకుండా.. నావిగేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.



మరోవైపు భూముల రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వం రైతులకు కీలక పాత్ర కల్పిస్తోంది. గ్రామాలలో భూముల రీసర్వే ప్రారంభం, ముగింపు విషయంలో రైతుల ప్రమేయం ఉండనుంది. భూముల రీసర్వే ప్రారంభం, ముగింపుతో పాటుగా ఆర్‌వోఆర్-భూమి హక్కుల నిర్ధారణ, పాస్‌పుస్తకాల జారీ.. ఇలాంటి కీలకమైన అంశాలలో రైతుల భాగస్వామ్యం ఉంటుంది. ఈ మేరకు ఏపీ రెవెన్యూ శాఖ అధికారులకు సూచించింది. భూముల రీసర్వేకు నోటీసుల జారీ దగ్గర నుంచి భూమి హక్కుల నిర్ధారణ వరకు రైతుల భాగస్వామ్యం ఉండేలా విధివిధానాలు రూపొందించారు. ఇందులో భాగంగా గ్రామాలలో రైతులు, పట్టాదారులతో సభలు నిర్వహించనున్నారు అధికారులు.

# ఏపీలో గ్రీన్ కవర్ ప్రాజెక్టు యాక్షన్ ప్లాన్ ఉగాది నుంచి అమలు,,,,

## పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20,** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉగాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ ప్రాజెక్టు పనులు చేపట్టాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు భాగస్వామ్యం తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకుని.. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో అటవీశాఖ సహా వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2047 నాటికి రాష్ట్రం మొత్తం భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న పవన్ కళ్యాణ్.. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాలన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.. రాబోయే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సిందిగా పిలుపునిచ్చారు. జాతీయ రహదారుల తరహాలోనే రాష్ట్ర రహదారులకు ఇరువైపులా కూడా మొక్కలు నాటేలా చూడాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు సహాయపడుతుందని.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలని సూచించారు. తీర ప్రాంతం వెంబడి ఆయా వాతావరణ పరిస్థితులను తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని.. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

రైతుల భూములు, కాలువలు, చెరువు గట్ల వెంబడి పండ్ల రకాల మొక్కలు నాటాలని, పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ పనుల కోసం అవసరమైన బడ్జెట్ కేటాయింపులపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని.. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

# ఊరికో రేటు..! పంపిణీ నష్టాల నివారణ పనుల్లో కక్కుర్తి

**లైనిక్స్ కండక్టర్లతో నష్టాల తగ్గింపునకు ట్రాన్స్?కో నిర్ణయం**
**200 కి.మీ.ల మేర కండక్టర్ల మార్పిడికి టెండరు**
**కి.మీకు 2.43 లక్షలుగా ధర నిర్ణయం**
**నెల్లూరు జిల్లాలో అదే ధర ఖరారు**
**విశాఖలో మాత్రం 15 వేలు పెంపు**


**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 20,** విద్యుత్తు వినియోగదారులపై చార్జీల భారాన్ని తగ్గించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు విద్యుత్తు పంపిణీ సంస్థలు భారీ కసరత్తే చేస్తున్నాయి. విద్యుత్తు లైన్లలో అత్యాధునిక పరికరాలను అమర్చడం ద్వారా పంపిణీ నష్టాలను తగ్గించాలని నిర్ణయించాయి. ఆయా డిస్కంల పరిధిలో ఈ పనులకు టెండర్లను పిలుస్తున్నాయి. అయితే ఈ పనులు కొందరు విద్యుత్ అధికారులకు కాసుల వర్షాన్ని కురిపిస్తున్నాయి. ఒకే రకమైన లైనిక్స్ కండక్టర్‌కు నెల్లూరు జిల్లాలో ఒక ధర....విశాఖపట్నం జిల్లాలో మరో ధర నిర్ణయించడంపై విమర్శలు వస్తున్నాయి.

ఏమిటీ లైనిక్స్ కండక్టర్లు?

విద్యుత్తు పంపిణీ నష్టాల నివారణలో కండక్టర్ల పాత్ర కీలకం. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు లైన్లలో అల్యూమినియం కండక్టర్ స్టీల్ రీఇన్‌ఫోర్స్డ్(ఏసీఎసఆర్) లైనిక్స్ కండక్టర్లను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటి స్థానంలో ఏసీఎసఎస్ (అల్యూమినియం కండక్టర్ స్టీల్ సపోర్టెడ్) లైనిక్స్ కండక్టర్లను వినియోగించాలని నిర్ణయించారు. ఏసీఎసఆర్ కండక్టర్లు అధిక ఉష్ణోగ్రతల్లో ఎక్కువ విద్యుత్తును నష్టపోతాయి. ఏసీఎసఎస్ కండక్టర్లు 200 డిగ్రీ సెంటిగ్రేడ్‌లోనూ విద్యుత్తును నష్టపోకుండా సరఫరా చేస్తాయి. ఏసీఎసఆర్ కన్నా ఏసీఎసఎస్ లైనిక్స్ కండక్టర్ల విద్యుత్తు సరఫరా సామర్థం రెండున్నర రెట్లు అధికం. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఏసీఎసఎస్ లైనిక్స్ కండక్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ధర నిర్ణయంలో ఇష్టారాజ్యం

ట్రాన్స్‌కో ఏటా వివిధ మెటీరియల్స్‌కు సంబంధించి స్టాండర్ట్ షెడ్యూల్ రేట్లను (ఎస్ఎసఆర్) నిర్ణయిస్తుంది. ఆ మేరకు ఏసీఎసఎస్ లైనిక్స్ కండక్టర్ ధర



కిలోమీటరుకు రూ.2.43 లక్షలు. రాష్ట్రంలో ఎక్కడ టెండరు పిలిచినా ఇదే ధరను నిర్ణయించాలి. కానీ, ఈ నెల నెల్లూరు జిల్లా, విశాఖపట్నం జిల్లాలో సుమారు 200 కిలోమీటర్ల మేర లైనిక్స్ కండక్టర్ల మార్పిడికి పిలిచిన టెండర్లలో వేర్వేరు రేట్లు పెట్టారు. రెండు చోట్లా ఒకే కండక్టర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అయినా, నెల్లూరు జిల్లాలో నిర్ణయించిన ధర కన్నా విశాఖపట్నం జిల్లాలో నిర్ణయించిన ధర రూ.15వేలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు జిల్లాలోని రాచర్లపాడు - కావలి మధ్య 132 కేవీ లైన్‌లో 76 కిలోమీటర్ల మేర కండక్టర్‌ను ఏర్పాటు చేసేందుకు టెండరు పిలిచారు. ఎస్ఎసఆర్‌లో నిర్ణయించిన మేరకే ఇక్కడ ధర నిర్ణయించారు. అయితే ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విశాఖపట్నం జిల్లాలో మాత్రం ధర పెంచేశారు. ఇక్కడ బ్రాండిక్స్ ఫ్యాక్టరీ నుంచి నర్సింగబిల్లి వరకు 77 కిలోమీటర్లు, పెందుర్తి నుంచి ఆనందపురం వరకు 118.5 కిలోమీటర్లు మేర కండక్టర్ ఏర్పాటుకు టెండరు పిలిచారు. కిలోమీటరుకు ఇక్కడ రూ.2,58,095 లుగా ధరను నిర్ణయించడంపై ఆరోపణలు వస్తున్నాయి. సుమారు 200 కిలోమీటర్ల మేర రూ.15వేలు చొప్పున దోపిడీకి అధికారులు తెర దీశారన్న విమర్శలున్నాయి. మున్ముందు ఇంకా కొన్ని వందల కిలోమీటర్ల మేర లైనిక్స్ కండక్టర్లను మార్చాల్సి ఉన్న నేపథ్యంలో, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆదిలోనే ఈ దోపిడీకి చెక్ పెట్టాల్సి ఉంది.

# సినిమా



## ఈ స్టార్ హీరోది ఎంత మంచి మనసో! ఏకంగా ఆ జంతువును దత్తత తీసుకున్న శివ కార్తికేయన్

కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగులోనూ ఈ నటునికి పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా అమరన్ సినిమా శివ కార్తికేయన్ కు పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తీసుకొచ్చింది. గతేడాది మదరాసి సినిమాతో ఆకట్టుకున్న ఈ హీరో ఈ సంక్రాంతికి పరాశక్తి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అభిమానుల భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ మూవీ మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. 1960లలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం, తదితర సంఘటనల ఆధారంగా పీరియాడికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ పరాశక్తి సినిమాను తెరకెక్కించారు. అయితే ఎందుకోగానీ ఈ మూవీ పెద్దగా ఆడియెన్స్ కు ఎక్కలేదు. సినిమాల సంగతి పక్కన పెడితే.. హీరో శివ కార్తికేయన్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వండలూర్? జూ పార్క్?లోని ఏనుగును దత్తత తీసుకున్నారు. ఆరునెలల పాటు ఆ ఏనుగు సంరక్షణ బాధ్యతలను హీరోనే చూసుకోనున్నారు.చెన్నై సమీపంలోనే వండలూర్? జూ (అరిగ్నార్ అన్నా జూలాజికల్ పార్క్) ఉంది. ఇక్కడ ఉండే ప్రకృతి అనే పేరు గల ఏనుగు సంరక్షణను ఇప్పుడు శివ కార్తికేయన్? పర్యవేక్షించనున్నారు. ఈ విషయాన్ని జూ పార్క్ అధికారులు అఫీషియల్?గా ప్రకటించారు. ఇది చూసిన హీరో ఫ్యాన్స్.. అన్న గ్రేట్? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా శివ కార్తికేయన్ ఇలా జంతువులను దత్తత తీసుకోవడం ఇదేమీ మొదటి సారి కాదు. గతంలోనూ పలు సార్లు వివిధ జంతువులను దత్తత తీసుకుని వాటి బాగోగులు చూసుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఏనుగును దత్తత తీసుకుని మూగ జీవాలపై తన ప్రేమను చాటుకున్నాడీ ట్యాలెంటెడ్ హీరో.






## వెల్లుల్లి, ఉల్లి, అల్లం.

రోజువారీ వంటల్లో వెల్లుల్లి, అల్లం, ఉల్లిపాయల పాత్ర ఎంత ముఖ్యమైనదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ప్రతి ఇంటి వంట గదిలో ఈ మూడు పదార్థాలు ఖచ్చితంగా ఉంటాయి. కాబట్టి చాలా మంది వాటిని ఒకేసారి మార్కెట్ నుంచి పెద్ద మొత్తంలో తీసుకువచ్చి రిఫ్రిజిరేటర్?లో నిల్వ చేస్తారు . ఇతర కూరగాయల మాదిరిగా కాకుండా అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయలను రిఫ్రిజిరేటర్?లో ఉంచకూడదు. వాటిని రిఫ్రిజిరేటర్?లో ఉంచాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ మూడు పొడి పదార్థాలు. వాటిలో చాలా తక్కువ నీరు ఉంటుంది. కాబట్టి అవి చాలా త్వరగా చెడిపోవు. అదే వాటిని రిఫ్రిజిరేటర్?లో ఉంచితే ఏమి జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం..ఉల్లిపాయలు, వెల్లుల్లి, అల్లంలను ఫ్రిజ్?లో ఉంచడం సరైనదేనా?

వెల్లుల్లి, అల్లం, ఉల్లిపాయలను రిఫ్రిజిరేటర్?లో నిల్వ చేసినప్పుడు ఫ్రిజ్?లోని చల్లని తేమతో కూడిన గాలి ఈ పదార్థాలలో తేమను ఆకర్షిస్తుంది. ఇవి తేమకు గురైనప్పుడు ఈ వస్తువులు హైడ్రేట్ కావడం ప్రారంభిస్తాయి. ఇది వాటి క్షయాన్ని వేగవంతం చేస్తుంది. అదనంగా రిఫ్రిజిరేటర్?లోని తేమతో కూడిన గాలి బ్యాక్టీరియా, శిలీంధ్రాలు సంతానోత్పత్తి ప్రదేశంగా మారుతాయి. అందుకే కొన్నిసార్లు రిఫ్రిజిరేటర్?లో నిల్వ చేసిన వెల్లుల్లి, అల్లం, ఉల్లిపాయలు త్వరగా చెడిపోతాయి. వాటిపై బ్యాక్టీరియా చేరుతుంది. ఇలాంటి వాటిని తినడం కూడా ఆరోగ్యకరమైనది కాదు.

వెల్లుల్లి, అల్లం, ఉల్లిపాయలను ఎక్కడ, ఎలా నిల్వ చేయాలి?

వెల్లుల్లి, అల్లం, ఉల్లిపాయలను బహిరంగ, పొడి, బాగా వెంటిలేషన్ ఉన్న ప్రదేశంలో నిల్వ చేయడం ఉత్తమం. వాటిని బుట్టలో లేదా మెష్ బాక్స్?లో నిల్వ చేయడం ద్వారా వాటిలో తేమ పేరుకుపోదు. అవి ఎక్కువ కాలం సురక్షితంగా ఉంటాయి. అలా చేయడం ద్వారా అవి చెడిపోయే అవకాశాలు తగ్గుతాయి. రుచి, నాణ్యత దెబ్బతినవు. ఈ పదార్థాలను రిఫ్రిజిరేటర్?లో నిల్వ చేయడం వల్ల ఎటువంటి విషపూరిత రసాయనాలు ఉత్పత్తి కావు. కానీ సరిగ్గా నిల్వ చేయకపోవడం వల్ల అవి త్వరగా చెడిపోయే ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల ఉల్లిపాయలు, వెల్లుల్లి, అల్లంలను గది ఉష్ణోగ్రత వద్ద మాత్రమే నిల్వ చేయడం మంచిది.



## మన పూర్వీకులు తిన్న ఈ ఆహారంలో ఇన్ని సీక్రెట్స్ ఉన్నాయా

ఒకప్పుడు పల్లెటూళ్లలో సజ్జ రొట్టెలు, సజ్జ జావ ప్రధాన ఆహారంగా ఉండేవి. కాలక్రమేణా మరుగున పడిన ఈ సిరి ధాన్యం మళ్ళీ ఇప్పుడు వెలుగులోకి వస్తోంది. మారిన జీవనశైలి కారణంగా వస్తున్న వ్యాధులను తరిమికొట్టే శక్తి సజ్జలకు ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శరీరానికి శక్తినివ్వడమే కాకుండా కండరాల పటుత్వానికి ఇవి ఎలా తోడ్పడతాయో ఇప్పుడు చూద్దాం.

డయాబెటిస్ నియంత్రణలో నంబర్ 1

మధుమేహ వ్యాధిగ్రస్తులకు సజ్జలు ఒక వరం. దీనికి ప్రధాన కారణం వీటిలో ఉండే తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్. సజ్జలు తిన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగవు. వీటిలో ఉండే అధిక ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి.

గుండె పదిలం.. బీపీ అదుపు

సజ్జలలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గించి హైబీపీని నియంత్రణలో ఉంచుతాయి. వీటిలోని ఫైబర్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించి, గుండెపోటు ముప్పును నివారిస్తుంది.గుండె కండరాలను బలోపేతం చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

బరువు తగ్గాలనుకునే వారికి..

బరువు తగ్గడానికి కఠినమైన డైటింగ్ చేసే బదులు సజ్జలను ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమం. వీటిలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కొద్దిగా తిన్నా కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది. మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలతో బాధపడేవారికి సజ్జలు అద్భుతంగా పనిచేస్తాయి.

కండరాల పటుత్వం -- రోగనిరోధక శక్తి

వ్యాయామం చేసేవారికి, శారీరక శ్రమ అధికంగా ఉండేవారికి సజ్జలు గొప్ప శక్తినిస్తాయి. సజ్జలలో ఉండే థయామిన్, నియాసిన్ వంటి బి-విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసం, అలసట దరిచేరవు. వీటిలో ఉండే నాణ్యమైన ప్రోటీన్లు కండరాల నిర్మాణానికి, దృఢత్వానికి తోడ్పడతాయి. పాస్ఫరస్ ఎముకలను బలోపేతం చేస్తే జింక్ రోగనిరోధక శక్తిని పెంచి గాయాలు త్వరగా మానేలా చేస్తుంది.

ప్రస్తుత కాలంలో మహిళలు, పిల్లల్లో రక్తహీనత ఎక్కువగా కనిపిస్తోంది. సజ్జలలో ఉండే సహజ సిద్ధమైన ఐరన్ రక్తాన్ని వృద్ధి చేయడంలో ఎంతో మేలు చేస్తుంది. వారానికి కనీసం మూడు సార్లు సజ్జ రొట్టెలు లేదా సజ్జ జావను మీ డైట్?లో చేర్చుకోండి. ఇవి కేవలం ఆహారం మాత్రమే కాదు, మీ శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసే ఔషధాలు.

## మధ్యలో ఐసీసీకి తలపోటు

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ నియంత్రణ మండలి మధ్య వివాదం ఇప్పుడు ముదిరి పాకాన పడింది. 2026 టీ20 వరల్డ్ కప్?లో భాగంగా భారత్?లో మ్యాచ్?లు ఆడటానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తోంది. మంగళవారం సచివాలయంలో మీడియా ముందు మాట్లాడిన బంగ్లా క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, భారత బోర్డుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీసీఐ మాట విని ఐసీసీ తమపై అన్యాయమైన నిబంధనలు విధిస్తే వాటిని ఏమాత్రం అంగీకరించబోమని తెగేసి చెప్పారు. గతంలో భారత్ పాకిస్తాన్ వెళ్ళడానికి నిరాకరించినప్పుడు వేదికలు ఎలా మార్చారో, ఇప్పుడు తమ విషయంలో కూడా అలాగే చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

నిజానికి, ఐసీసీ ఇప్పటికే బంగ్లాదేశ్ బోర్డుకు ఒక అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. జనవరి 21లోగా బంగ్లాదేశ్ జట్టు భారత్?లో ఆడటంపై తన తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంటుంది. ఒకవేళ భద్రతా కారణాలు లేదా మరే ఇతర సాకులతో ఇండియాకు రాము అని బంగ్లాదేశ్ చెబితే, ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ర్యాంకింగ్స్ ఆధారంగా బంగ్లాదేశ్ స్థానాన్ని స్కాట్లాండ్ జట్టుకు కేటాయించి, టోర్నీని యథావిధిగా నిర్వహించాలని ఐసీసీ భావిస్తోంది. దీనిపై బంగ్లా మీడియా కమిటీ ఛైర్మన్ అమ్జద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఐసీసీ ప్రతినిధులతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఒక స్పష్టత వస్తుందని తెలిపారు.

ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం.. బంగ్లాదేశ్ గ్రూప్-సిలో న్యూజిలాండ్, వెస్టిండీస్, ఇటలీ, నేపాల్?లతో కలిసి ఉంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్?తో తమ తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ వేదికల మార్పు విషయంలో బంగ్లా పట్టుబడుతుండటం ఐసీసీకి పెద్ద సవాల్?గా మారింది. షెడ్యూల్ మార్చడానికి ఐసీసీ సిద్ధంగా లేదని వార్తలు వస్తున్న నేపథ్యంలో, బంగ్లాదేశ్ వరల్డ్ కప్ నుంచి తప్పుకుంటుందా లేక మెట్టు దిగి భారత్?కు వస్తుందా అనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. క్రికెట్ మైదానంలో జరగాల్సిన పోరాటం కాస్తా, ఇప్పుడు బోర్డుల మధ్య యుద్ధంలా మారిపోయింది.



## తిలక్ వర్మ ప్లేస్ లో ఆడేది ఎవరు?

వన్డే సిరీస్?ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్?లో కివీస్?ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్?పూర్?లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గాయం కారణంగా ఈ సిరీస్?లోని మొదటి మూడు మ్యాచ్?లకు దూరం కావడం భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. అతనికి ఆపరేషన్ జరగడంతో, అతని స్థానంలో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్?ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో ఉన్న ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్?ను మిడిల్ ఆర్డర్?లో ఆడిస్తారా లేక శ్రేయస్ అయ్యర్?కు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అయ్యర్ ప్రస్తుతం వరల్డ్ కప్ జట్టులో లేనందున, బ్యాకప్ ప్లేయర్?గా అతన్ని పరీక్షించే అవకాశం ఉంది.

ఓపెనింగ్?లో అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ వచ్చే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బాధ్యతలతో పాటు ఓపెనర్?గా సంజూ తన మార్క్ చూపించాల్సి ఉంది. వన్డేల్లో వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ యాదవ్, తనకు ఇష్టమైన టీ20 ఫార్మాట్?లో మళ్ళీ ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబేలు జట్టుకు బలాన్ని ఇస్తున్నారు. ఇక ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ మరోసారి తన పవర్ చూపించడానికి సిద్ధమయ్యాడు. బౌలింగ్ విషయానికి వస్తే.. జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో అర్ష్?దీప్ సింగ్, హర్షిత్ రాణాలు పేస్ బాధ్యతలు మోయనున్నారు. నాగ్?పూర్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వరుణ్ చక్రవర్తి ప్రధాన స్పిన్నర్?గా బరిలోకి దిగడం ఖాయం. మరో స్పిన్ ఆప్షన్?గా రవి బిష్ణోయ్ లేదా కుల్దీప్ యాదవ్?లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, ఈ టీ20 సిరీస్?ను విజయంతో ప్రారంభించి వరల్డ్ కప్ ముందర ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com